గోల్డ్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు

తైక్వాండోలో జనగామ విద్యార్థుల ప్రతిభ

జనగామ చౌరస్తా, ఆగస్టు 26 : హైదరాబాద్‌లో జరిగిన తైక్వాండో ఒలంపిక్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌లో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. దీనికి సంబంధించిన వివరాలను తైక్వాండ్ మాస్టర్ ఎండీ అబ్బాస్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. లింగాల ఘనపురం మండలం వడిచర్లకు చెందిన విద్యార్థులు బీ వైవిజ్ఞ, వీ శివానీ, పీ సుప్రియ, పీ స్ప్రింక్లీ రూత్, ఎం మనస్వీ గోల్డ్ మెడల్స్ సాధించగా, జనగామకు చెందిన గంగ శ్రావ్య, కే దేవాన్స్, ఎండీ గౌస్ పాషా బ్రాంజ్ మెడల్స్ పొందినట్లు అబ్బాస్ పేర్కొన్నారు. దేశంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను చూసి ఆడబిడ్డలు భయపడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లేలా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందాలని ఆయన సూచించారు. పతకాలు పొందిన విద్యార్థులను తైక్వాండో జిల్లా గౌరవాధ్యక్షుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి తదితరులు అభినందించారు.

గణపతి నవరాత్రులను ప్రశాంతంగా జరపాలి

జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

రఘునాథపల్లి ఆగస్టు 26: వినాయక చవితిని పురస్కరించుకొని గణేశ్ మండపాల వద్ద వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం గణపతి విగ్రహాల ప్రతిష్టాపనకు పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. జనగామ రూరల్ పరిధిలోని లింగాల ఘనపురం రఘునాథపల్లి, చిల్పూరు మండలాల పరిధిలోని ప్రజలు పోలీసుల సూ చనలు పాటించాలని ఆయన కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై నరేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పంతులు మహాలక్ష్మికి గోల్డ్‌మెడల్

మెరిట్‌కార్డు, గోల్డ్ మెడల్ అందుకున్న మహాలక్ష్మి

జనగామ, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ) : కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు నుంచి జనగామకు చెందిన పంతులు మహాలక్ష్మి మెరిట్‌కార్డు, గోల్డ్ మెడల్ అందుకున్నారు. ప్రతి ఏడాది పదో తరగతి, ఇంటర్‌లో 90 శాతానికి పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మున్నూరుకాపు విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో జనగామకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు పంతులు ప్రభాకర్‌రావు కుమార్తె మహాలక్ష్మికి ట్రస్టు బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎంఆర్ వెంకట్రావు చేతుల మీదగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ సంఘం అందిస్తున్న ప్రోత్సాహంతో పై చదువుల్లో పట్టుదలతో ఉత్తమ మార్కులు, ర్యాంకు సాధించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. అవార్డు అందించిన నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ రూరల్, ఆగస్టు 26 : ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో 2024-2025 సంవత్సరానికి చదువుకోవాలనే ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్ ప్రకాశం తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ కారణాలతో చదువుకు దూరమైన వారు ఉన్నత చదువులకు అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల వారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెగ్యులర్ టెన్త్, ఇంటర్ మాదిరిగానే ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అందించే సర్టిఫికెట్లు అన్ని అర్హతలకు ఉపయోగపడుతాయన్నారు. ఇందులో ప్రవేశం పొందిన విద్యార్థులకు సెలవు రోజులు మాత్రమే తరగతులు నిర్వహిస్తామని ప్రకాశం తెలిపారు. మరిన్ని వివరాలకు 8186937216, 8074254992లో సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను. Cell: 8121225656, 8885558638.
NTW-320314

WANTED HOSPITAL STAFF

★Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM.
NTW-0418

PLOTS FOR SALE

★వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-323349

★HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. వెంటనే సంప్ర: 9553255936.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జనగామలో చిన్నారులకు జ్ఞాపికలు ఇస్తున్న త్రిపురారి పద్మ

పెద్దరాంచర్లలో వేడుకలు నిర్వహిస్తున్న యాదవులు

బచ్చన్నపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో ..

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో..

గోవిందకృష్ణ జై.. గోపాలకృష్ణ జై

- జిల్లాలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
- చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు

జనగామ, (నమస్తే తెలంగాణ)/జనగామ చౌరస్తా/జనగామరూరల్/రఘునాథపల్లి/దేవరుప్పుల/నర్మెట/బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/ తరిగొప్పుల, ఆగస్టు 26 : శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం జిల్లాలో ఘనంగా జరిగాయి. జనగామలో బాలభారతి సంస్థ ఆధ్వర్యంలో ఏకశిల పబ్లిక్ స్కూల్ లో చిన్ని కృష్ణుడు కృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించారు. త్రిపురారి రామకృష్ణ సిద్ధాంతి, భగీరథమ్మ జ్ఞాపకార్థం బాలభారతి సంస్థ ద్వారా బహుమతులు అందించినట్లు నిర్వాహకురాలు త్రిపురారి సూ ర్యప్రసాద్ పద్మ తెలిపారు. ఏకశిల పబ్లిక్ స్కూల్ అధినేత ఇందిరా ఉపేందర్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలైన ఏకశిల పబ్లిక్ స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధవి, త్రిపురారి శశితేజ సౌమ్య పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శ్రీకృష్ణుడు వేషధారణలో ప్రథమ బహుమతిని ఆర్యభట్ట పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థి విగ్నేష్ పటేల్‌కు హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అందజేశారు. అంబేద్కర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంతో టీచర్ జీ అనిత మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు అవగాహన కల్పించేందుకు శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రబోధ సేవా సమితి, ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి ప్రతిమ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొడుతూ వేడుకలను జరుపుకున్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నికృష్ణుడు, సత్యభామ వేషధారణలతో చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, వెంకటలక్ష్మి, సంధ్యారాణి, మౌనిక పాల్గొన్నారు. దేవరుప్పుల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రా ల్లో చిన్నారులతో వేడుకలు నిర్వహించారు. కృష్ణ డు, గోపికల వేషధారణలో ఆటపాటలతో అలరించారు. అంగన్‌వాడీ టీచర్లు ఉట్టికొట్టే సన్నివేశంగా నిర్వహించారు. జనగామ మండలం పెద్దరాంచర్లలో యాదవులు ప్రత్యేక పూజలు చేశారు. నర్మెటతోపాటు పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషాదారణలతో చిన్నారులు ఉట్టి కొట్టి సంబురాలు జరుపుకున్నారు. బచ్చన్నపేటలోని అంజయ్యనగర్-3 , లింగంపల్లి, కొడవటూరులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో కృష్ణుడి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గణపురం కవిత, కమల, రాములమ్మ, ప్రేమలక్ష్మి, ఆయా తేలుకంటి రాజేశ్వరి పాల్గొన్నారు. బండనాగారంలో యువత శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ప్రదర్శనలిచ్చారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని 6వ అంగన్‌వాడీ సెంటర్లో ప్రతి నెల నాలుగో శనివారం నిర్వహించే ఈసీసీఈలో భా గంగా టీచర్ మునిగాల రాణి నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. పిల్లల తల్లి దండ్రులు గోనెల లింగయ్య, గోనేల శేఖర్, కొత్తపల్లి వెంకటేశ్, పెస రు సాంబరాజు పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం కూనూరులోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులతో ఆటపాటలు కొన సాగించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ చేగొండ సంధ్యారాణి, హెల్పర్ కోమల పాల్గొన్నారు. తరిగొప్పులలోని గీతా మందిరంలో శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పూజారి కృష్ణనంద స్వామి నేతృత్వంలో చిన్నారులు నృత్యాలు చేశారు. నాగబండి బాల్‌రాములు, కౌడ లక్ష్మీనారాయణ, పుప్పల గట్టుమల్లు, సతీశ్, ర వి, రాజు, కరుణాకర్ పాల్గొన్నారు.


జనగామలో యాదవ సంఘం నేతృత్వంలో..

కూనూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో...

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

జనగామలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. గీతాశ్రమంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఓంసాయి గార్డెన్‌లో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. మైత్రేయి నృత్య అకాడమీ మాస్టర్ సుకేశ్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన చేశారు. యాదవ మహాసభ పట్టణ అధ్యక్షుడు కానుగంటి ముత్తయ్య యాదవ్, దొనికెల రమాదేవి, బనుక శివరాజ్, వారాల రమేశ్, తొట్టె కృష్ణ, సింగరి ప్రశాంత్, వజ్జె పరశురాములు, రాజబోయిన శ్రీశైలం, కొమురయ్య, జిట్టె బాలకృష్ణ, ఉప్పలయ్య, యాదగిరి, లింగయ్య, గీతాశ్రమం పూజారి కొడిపాక ప్రభాకర్, బాలరాజు, నాగరాజు, దశరథం పాల్గొన్నారు.

ధర్మాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో..

జనగామలోని అంగన్‌వాడీ కేంద్రంలో..

తరిగొప్పులలో జరిగిన వేడుకల్లో చిన్నారులు

నర్మెటలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

యూపీఎస్‌తో ఉద్యోగులకు మేలు జరుగదు

టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్

జనగామ చౌరస్తా, ఆగస్టు 26 : ప్రభుత్వ ఉద్యోగుల కోసం 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)ను అమల్లోకి తీసుకొస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ దీంతో ఉద్యోగులకు మేలు జరుగదని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. యూపీఎస్ విధానంలో ఉద్యోగులకు సామాజిక భద్రత లేదని తెలిపారు. ఉద్యోగి తన వేతనం నుంచి 10 శాతం చెల్లించి, రిటైర్మెంట్ తర్వాత తను పొదుపు చేసుకున్న డబ్బులను తనే పెన్షన్‌గా పొందే విధానం (యూపీఎస్) సరైంది కాదని పేర్కొన్నారు. సీపీఎస్ లాంటిదే యూపీఎస్ అని తెలిపారు. ఈ పథకం ప్రకారం పదేళ్ల సర్వీస్ ఉన్న ఉద్యోగి మరణిస్తే, తన కుటుంబానికి 10 శాతం మాత్రమే పెన్షన్‌గా చెల్లిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగి మృతితో రోడ్డునపడ్డ ఆ కుటుంబం పది శాతం పెన్షతో ఎలా బతుకుతుందని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ వంటిదేనని తెలిపారు. పాత పెన్షన్ విధానానికి ఇది ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని శ్రీనివాస్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల నుంచి పది శాతం వేతనాన్ని యూపీఎస్ కాంట్రిబ్యూషన్‌గా సేకరించి ప్రైవేట్, కార్పొరేట్ సంస్థల్లో పెట్టుబడులుగాపెట్టి, వచ్చిన లాభంతో పెన్షన్ ఇవ్వడానికి సిద్ధపడిందని ఆయన విమర్శించారు. ఇది ఉద్యోగుల వేతనాల సొమ్ముతో వ్యాపారం చేయడం లాంటిదని ఎద్దేవా చేశారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను ఉద్యోగులందరూ తిరస్కరించాలని పిలుపునిచ్చారు. పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని, ఇందుకోసం పోరాటం చేస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

సభ్యత్వ నమోదులో భాగస్వాములవ్వాలి

జనగామ, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ) : గడపగడపకూ బీజేపీ సభ్యత్వం నమోదు లక్ష్యంగా నాయకులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక జూబ్లీగార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు దశమంత రెడ్డి అధ్యక్షతన బీజేపీ సభ్యత్వ నమోదు వర్క్‌షాప్ నిర్వహించారు. చింతల మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి ప్రతి బూత్‌లో 200 సభ్యత్వాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కొంతం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి, ఎస్ విద్యాసాగర్ రెడ్డి, ఉడుగుల రమేశ్, లేగా రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శివరాజ్ యాదవ్, సొడ రమేశ్, దుబ్బ రాజశేఖర్, హరిశ్చంద్రగుప్తా, రాజు నాయక్, పట్టణ అధ్యక్షుడు అనిల్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

లింగాలఘనపురం ఆగస్టు 26: పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.జనగామంలోని టీఎన్‌జీవో జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ ఖాజా షరీఫ్, ప్రధాన కార్యదర్శి పెండెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొట్ల శంకర్, సహాయ కార్యదర్శిగా సంతోషిమాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రవీణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు, రాష్ట్ర పంచాయతీ సంఘం కన్వీనర్ బలరాం, కో కన్వీనర్ వెంకటరమణ పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయ అభివృద్ధికి కృషి

ఆలయం వద్ద నరేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి

బచ్చన్నపేట, ఆగస్టు 26 : సిద్ధేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేస్తామని వాస్విక్ గ్రూపు చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం వారు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేశ్‌కుమార్ మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యమున్న సిద్ధేశ్వరుడి ఆలయ అభివృద్ధికి తమవంతు చేయూతనిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సాయిల్ల రాజు

రైతులందరికీ రుణమాఫీ

వర్తింప చేయాలి : బీఆర్ఎస్

తరిగొప్పుల, ఆగస్టు 26 : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుందరికీ రూ.2 లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు సాయిల్ల రాజు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనల పేరిట అనేక మంది రైతులకు రుణమాఫీ అమలు చేయడం లేదన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి లభిస్తున్న ప్రజాదరణను ఓర్వలేక అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆయన విమర్శించారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు.

గంగూలితో ఏదునూరి రమేశ్

ఇండియా మాజీ క్రికెట్ కెప్టెన్ గంగూలిని కలిసిన రమేశ్

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 26 : ఇండియా మాజీ క్రికెట్ కెప్టెన్ సౌరవ్ గంగూలిని డాబర్ కంపెనీలో ఉమ్మడి వరంగల్ జిల్లా సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఏదునూరి రమేశ్ కలిశారు. శనివారం కోల్‌కతాలో జరిగిన సమావేశంలో రమేశ్ గంగూళితో 'మీట్ అండ్ గ్రీట్' ఏర్పాటు చేశారు. కాగా మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రమేశ్‌ను సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అక్కనపల్లి అంజయ్య, గౌరవ అధ్యక్షుడు ఇల్లందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోపగాని వెంకటేశ్, కౌషిక్, సంపత్, కుమారస్వామి, చిలగాని విజయ్, రాజేశ్వర్, గట్టు రవి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చిల్పూరు,ఆగస్టు 26 : మండలంలోని నష్కల్‌కు చెందిన చెందిన వడ్లకొండ వినయ్‌కుమార్ ముంబయిలో అనుమానాస్పద స్థితిలో ఇటీవల మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి తల్లిదండ్రులు వడ్లకొండ శంకర్-మణెమ్మ, కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర పైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, స్వామి, చంద్రమౌళి, శంకర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామికి భక్తుల పూజలు

పాలకుర్తి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాలకుర్తి,ఆగస్టు 26 : మండల కేంద్రంలోని స్వయం భు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. శ్రావణ మాసం సోమవారం సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో సందడిగా మారింది. దైవదర్శనం కోసం ఆలయ ప్రాంగణంలో భక్తులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయలంలో పూజలు చేశారు. కొండ దిగువన ఉన్న చండీకా అమ్మవారి ఆలయం, సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు స్వామి వారి తీర్థాప్రసాదాలు అంధించి ఆశీర్వచనాలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థానం ఈవో భాగం లక్ష్మీప్రసన్న ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది ముంజ రాములు, ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, పాల్గొన్నారు.

అంబాల శ్రీధర్‌కు 'తెలుగు వెలుగు' నంది పురస్కారం

అంబాల శ్రీధర్

దేవరుప్పుల, ఆగస్టు 26 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న అంబాల శ్రీధర్‌ను తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారం వరించింది. కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్-తెలుగు వెలుగు జాతీయ వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కళల్లో విశిష్ట సేవలందించిన వారికి అవార్డులు ప్రదానం చేస్తున్నారు. కాగా సాహితీ వేదిక ఆంధ్రప్రదేశ్ గౌరవాధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రావు, రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మండలి లక్ష్మణబాబు సోమవారం వివరాలు వెల్లడించారు. అంబాల శ్రీధర్ ఈ అవార్డుకు ఎంపికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా అంబాల శ్రీధర్ కరోనా సందర్భంగా జరిగిన విధ్వంసం, మానవ విలువలపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌కు అవార్డు లభించిందని శ్రీధర్ తెలిపారు. ఈ అవార్డును గిడుగు రాంమూర్తి పంతులు జయంతి- తెలుగుబాషా దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 15న విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో అందజేస్తారని వివరించారు.

హైవేపై ప్రమాదాల నివారణకు బారికేడ్ల ఏర్పాటు

పల్లగుట్ట క్రాస్ రోడ్డు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయిస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ వేణు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 25 : రోడ్డు ప్రమాదాల నివారణకు వరంగల్-హైదరాబాద్ హైవేపై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ జీ వేణు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాతీయ రహదారిపై పల్లగుట్ట క్రాస్ రోడ్డు వద్ద యూటర్న్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వీటి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. చిల్పూరు మండలం నుంచి వచ్చే ప్రజలతోపాటు వ్యవసాయాదారులు యూటర్న్ వద్ద గమనించకుండా రోడ్డు దాటుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నందున బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. హవేపై రాఘవాపూర్, తాటికొండ, పల్లగుట్ట క్రాస్ రోడ్లు ఉన్నాయని, వాహనదారులు వాటిని గమనిస్తూ ప్రయాణించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ముగ్దం, రవికుమార్, రఘు, కుమార్, శ్రీనివాస్, గోవిందు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

చిల్పూరు : రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని చిన్నపెండ్యాల శివారులోని యూటర్న్ వద్ద రాంగ్ రూట్‌లో వస్తున్న వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. వరంగల్-హైదరాబాద్ హైవేపై కొందరు వాహనదారులు రాంగ్‌రూట్‌లో వస్